రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు ;
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 35 | బుధవారం 26 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 35 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 WEDNESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## ఎన్ని సమస్యలున్నా మేనిఫెస్టోలోని ప్రతిహామీని నెరవేర్చుతాం



అమరావతి:ఎన్ని సమస్యలున్నా మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్ 6 పథకాల అమలుపై శాసనసభలో షెడ్యూల్ విడుదల చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. సంప్రదాయాలు మరచి, నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదని ప్రజలు అని స్పష్టం చేశారు.

స్వార్థ ప్రయోజనాల కోసం మూడు పార్టీలు కలిసి పోటీ చేయలేదని, దగా పడ్డ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడం డబుల్ ఇంజన్ సర్కారుతోనే సాధ్యమని భావించామన్నారు. స్వర్ణాంధ్ర %-%విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని, రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర సహకారం మరువలేనిదని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం:**
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోడానికి రేయింబవళ్లు పనిచేస్తాం. అధికారం చేపట్టగానే రూ. 3000 వేలు పింఛను 4000 వేలు చేశాం. 8 లక్షల 8 వేల 570 మంది దివ్యాంగులకు గత ఐదేళ్లలో ఒక్క పైసా కూడా పింఛను పెంచలేదు. కానీ కూటమి ప్రభుత్వం రాగానే రూ. 3 వేల నుంచి 6 వేలు చేశాం. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. మన దేశంలో ఒక్క పెన్షన్ల కింద ప్రతి ఏటా 64 లక్షల మందికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. సేవాభావంతోనే ప్రతి నెలా ఒకటో తేదీ పింఛను ఇస్తున్నాం. గత ఐదేళ్లలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి . ఎన్డీఏ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తోంది. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నాక్యాంటీన్లను గత ప్రభుత్వం నిలిపేసింది. 204 అన్నాక్యాంటీన్లు పునరుద్ధరించాం. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీపం పథకం కింద పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. 48 గంటల్లో లబ్ధిదారులకు కట్టిన డబ్బు రీ పే చేస్తున్నాం. ఇందుకోసం రూ. 2,684 కోట్లు వెచ్చిస్తున్నాం. దీపం పథకం కింద కోటిమంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా 93 లక్షలమందికి గ్యాస్ సిలిండర్లు అందించాం. సమైక్యాంధ్రలో నేను దీపం పథకం తెచ్చాను. ఆడబిడ్డలకు ఇబ్బంది లేకుండా వంటగ్యాస్ ఇస్తున్నాం. డీఎస్సీ ఇప్పటికే ప్రకటించాం. రానున్న విద్యా సంవత్సరం 16, 354 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుడతాము.. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింపజేస్తాం. రైతు భరోసా కింద కేంద్రం ఇచ్చే రూ. 6000కు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ. 14,000 కలిపి మూడు వాయి ఎదాల్లో ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తాం. వేట నిషేధ సమయంలో మత్స్య కారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం కార్యక్రమాన్ని అమలు చేస్తాం.

**వడ్డెరలకు క్వారీల్లో 10 శాతం రిజర్వేషన్లు:**
పేదరికం లేని సమాజమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ తెచ్చేందుకు సబ్ కమిటీ వేసి అధ్యయనం చేస్తున్నాం. చట్ట సభల్లో 33 శాతం రిజన్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. గీత కార్మికులను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేశాం. ఎక్కడా అపవిత్రతతకు చోటివ్వం.గత ప్రభుత్వంలో రాముని తల తీసేశారు. ప్రశ్నించిన మాపై కేసులు పెట్టారు. అంతర్వేదిలో రథం కాలిపోతే లెక్కలేని విధంగా ప్రవర్తించారు. హనుమంతుని చేయి విరిగితే బొమ్మేగా అని అవహేళన చేశారు. ప్రార్థనాలయాల జోలికి రావాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకుంటాం. నాయి బ్రాహ్మణుల జీతాలు రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంచాం. ఇమాములు, మోజోములకు గౌరవ వేతనం రూ. 15 వేలు చేశాం. గత ప్రభుత్వానికి ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలకు రూ. 2 వేల కోట్లు ఇచ్చేందుకు మనసు రాలేదు. సబ్ ప్లాన్ ఆపేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క వ్యక్తికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి జాగా, పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం. ఇప్పటికే లక్షా 14 వేల ఇళ్లు నిర్మించాం. ఈ ఏడాది జూన్ 12 నాటికి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతుంది. అప్పటికి 5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందిస్తాం. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు , మరుగుదొడ్లు, సోలార్ పవర్ , కరెంటు కనెక్షన్, గ్యాస్ , ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం. ఉగాది రోజున పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. పీ4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ. 650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ. 30 కోట్లు ఖర్చయింది. ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులు వేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు, గుడులకు, చెట్లకు కూడా పార్టీ రంగులు వేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపైనా బొమ్మలు వేశారు.

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లి లో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్క్ మంజూర య్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7 లక్షల 50 వేలమంది ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. డిజిటల్ హెల్త్ కార్డులపై వర్కవుట్ చేస్తున్నాం. ఇందులో మనం దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్నాం. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సాయం చేస్తున్నాం. వైద్య ఖర్చుల విషయంలో మధ్యతరగతి వారు ఇబ్బందులు పడుతున్నారు. కనుక రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికి రూ. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తాం. ప్రీమియం చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునే బాధ్యత తీసుకుంటాం.

## పవన్ కల్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా... ఎందుకంటే...: సీఎం చంద్రబాబు



అమరావతి: అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఏపీలో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కు కేటాయించామని, పరిశుభ్రంగా ఉండే ప్రతి నియోజకవర్గా నికి అవార్డులు ఇస్తామని అన్నారు. "ఇవాళ పంచాయ తీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఎందుకంటే... పల్లె పండుగ కింద ఒకే రోజున రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో జనరల్ బాడీ మీటింగ్ లు పెట్టి... అన్ని వర్క్ లకు నిధులు ఒక్కరోజులో మంజూరు చేసిన ఘనత భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కింది. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఉన్నా... అవి అప్పుడప్పుడు చేసేవాళ్లు. కానీ పవన్ బ్రహ్మాండంగా నాయకత్వం వహించి ముందుకు తీసుకెళుతున్నారు. అది అందరికీ స్ఫూర్తిదాయకం. గతంలో ఫైనాన్స్ కమిషన్ డబ్బులన్నీ డైవర్ట్ చేశారు. ఆ డబ్బులు తిరిగి చెల్లించి.... సెకండ్ ఇన్ స్టాల్ మెంట్ తీసుకువచ్చిన ఘనత పవన్ కే చెల్లింది. ఇప్పుడు పంచాయతీ శాఖను బలోపేతం చేసే బాధ్యతను తీసుకున్నారు. అన్నీ బాగానే చేస్తున్నారు కానీ... ఇంకా రోడ్ల విషయంలోనే కొంచెం అసంతృప్తి ఉంది. ఏ విధంగా చేయాలో ఆలోచిస్తున్న ట్టుంది. ఫర్వాలేదు... సంకల్పం ఉంటే మార్గాలుంటాయి... మనం కలసికట్టుగా కృషి చేద్దాం" అంటూ చంద్రబాబు వివరించారు.

## బెదిరించడం, భయపెట్టడం వంటివి మీకు అలవాటు.. మాకు కాదు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 19మంది వైస్ చాన్సలర్లలో ఒకేసారి 17 మందిని బలవంతంగా రాజీనామా చేయించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించామని ఆధారాలు ఇవ్వాలని కోరారు. ఆధారాలు ఇస్తే ఇప్పుడే విచారణకు ఆదేశిస్తానన్నారు. అనవసరమైన ఆరోపణలు చేయడం కాదు, ఆరోపణలు నిరూపించాలని మంత్రి లోకేశ్ సవాల్ విసిరారు. వైస్ చాన్సలర్లను మేం బెదిరించడం ఏమిటి? గవర్నర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలు నడుస్తాయని, ఎవరు బెదిరించారో చెప్పమనండి అంటూ మంత్రి మండిపడ్డారు. గతంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ ను రూమ్ లోకి వెళ్లకుండా తాళం వేసిన మీరా మాట్లాడేది? అంటూ అసహనం వ్యక్తం చేశారు. మీ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. వీసీలు తప్పుచేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. వీసీ పదవుల కోసం 500 మంది దరఖాస్తు చేశారని, గత ప్రభుత్వం మాదిరి ఆ పోస్టులను ఒకే వర్గానికి కట్టుబట్టలేదన్నారు. సామాజిక న్యాయం చేశామని, విద్యావేత్తలను వీసీలుగా నియమించినట్లు తెలిపారు. గతంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ రూమ్ కి తాళాలు వేశారు. బెదిరించడం, భయపెట్టడం, బయటకు పంపడం మీ అలవాటు అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పరదాలు కట్టుకొని తిరగడం, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీ వాళ్లకు అలవాటు, ఈ కేసులో ఇప్పటికే కొందరు జైలులో ఉన్నారని మంత్రి లోకేశ్ చెప్పారు.

## జగన్ వైఖరి నచ్చకే విజయసాయిరెడ్డి వెళ్లిపోయారు: గంటా శ్రీనివాస్



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చిన జగన్ అసెంబ్లీకి వచ్చి మూసుకుని కూర్చోవాలని అన్నారు. ప్రజల తీర్పును స్వాగతించకుండా జగన్ వ్యవహరి స్తున్న తీరు సరికాదని చెప్పారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్ష హోదా కోసం ఆరాటపడుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సీనియర్ నాయకుడని... చంద్రబా బుకు జగన్ సమకాలికుడు కాదనే విష యాన్ని ఆయన గ్రహించాలని హితవు పలికారు. జగన్ వైఖరి నచ్చకపోవడం వల్లే విజయసాయిరెడ్డి వైసీపీ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. చాలా మంది నేతలు వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేవలం అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే జగన్ నిన్న అసెంబ్లీకి వచ్చారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికలో పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు ప్రకటించాలని కోరారు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే రఘువర్మను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉపాధ్యాయుల పట్ల గత వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించిందని... మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అని మండిపడ్డారు.

## జగన్ ను చూసి ఏపీ ప్రభుత్వం భయపడుతోంది... అందుకే హోదా ఇవ్వడంలేదు: హర్ష కుమార్

**ప్రతిపక్ష హోదా ఇవ్వడం ప్రభుత్వ నిర్ణయమన్న హర్ష కుమార్**
**గతంలో ఢిల్లీలో బీజేపీకి 3 సీట్లు వచ్చినా ప్రతిపక్ష హోదా ఇచ్చారన్న మాజీ ఎంపీ**
**గ్రూప్-2 పరీక్ష అభ్యర్థులను చంద్రబాబు మోసం చేశారని విమర్శ**



అమరావతి: ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ నేతలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. కేవలం 11 సీట్లు మాత్రమే తెచ్చుకున్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని కూటమి నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా? లేదా? అనేది ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. గతంలో ఢిల్లీలో బీజేపీకి 3 సీట్లు వచ్చినా ప్రతిపక్ష హోదా ఇచ్చారని తెలిపారు. జగన్ ను చూసి కూటమి ప్రభుత్వం భయపడుతోందని, అందుకే వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అన్నారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రూప్-2 పరీక్ష అభ్యర్థులను సీఎం చంద్రబాబు మోసం చేశారని అన్నారు. చంద్రబాబు ఫోన్ రికార్డింగ్ ఆడియో విడుదల చేసి గ్రూప్-2 పరీక్ష విషయంలో డ్రామా ఆడారని విమర్శించారు. ఎల్లుండి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి గ్రూప్-2 అభ్యర్థులు గుణపాఠం చెపుతారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ చేత అన్నీ అబద్ధాలే చెప్పించారని వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉంది...



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి సి ఎల్ ఏ ముఖ్య కమీషనర్ జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తుల పరిష్కారంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. కేవలం 4.93 శాతం దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పున పరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని శివాలయాలు, ముఖ్య దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

## ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్ల వినియోగం

## అశ్లీల నృత్యా ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోము

## అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ సంఖ్యలో పోలీస్ బలగాల మొహరింపు



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఎస్పీ చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలను సందర్శించారు. ఫిబ్రవరి 26 న శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకుంటున్న భద్రత పరమైన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. క్యూ లైన్ ల నిర్వహణ, బారిగెట్స్ ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించు, బయటకి వచ్చు మార్గాలను పరిశీలించారు. డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలలని ఆదేశించారు. రైల్వే ట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకు ండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు ఎండోమెంట్ (ఆలయ సిబ్బంది), ప్రాథమిక ఆరోగ్య, అగ్నిమాపక %డ% విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలకు మహా శివరాత్రి సందర్భంగా సుమారు 80,000 మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 130 మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగి స్తున్నమన్నారు. వీరిలో ఒక ట్రైనీ డిఎస్పీ, ముగ్గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో 30 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, రెండు డ్రోన్లను కూడా వినియోగించుకోనున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని, వాహనాల పార్కింగ్ కి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దర్శనానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామని, రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు సారధ్యంలో ముగ్గురు సిఐ లు, ఆరుగురు ఎసై లతో కలిపి సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గోవాడ గ్రామంలో ఆలయ పరిసర ప్రాంతాలలో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సూచనలు, హెచ్చరికలు, ఆదేశాలు జారీచేసేందుకు ప్రతి చోట పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సాంకేతిక



పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రశాంత వాతావరణంలో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగేవిధంగా భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించుకొనే కళాప్రదర్శనలు, నాటకాలలో అస్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ దేవాలయ కమిటీ చైర్మెన్ లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోండి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : మీ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని నిలపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఏర్పాట్లను ఆయన వివరించారు. కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలో ఈనెల 27వ తేదీన జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 12 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారన్నారు. వారంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్సీ తూషార్ డూడి సమర్థంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ నిఘా ఉంచారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. బాపట్ల, రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. 100 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులందరికీ రెండు దశలలో శిక్షణలు ఇచ్చామన్నారు. డిఆర్ఓ, ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి....



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగు నీటిని చెరువులలో భద్రపరుచుకోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈనెల మార్చి 15వ తేదీతో ముగియనుం దన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సి పి డబ్ల్యూ ఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పి డబ్ల్యూ ఎస్ చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపో తుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వృధా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించరా దన్నారు. జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తరాలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్నెస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# శాసనమండలి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : కృష్ణ, గుంటూరు శాసనమండలి నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నిక పరిశీలకులు వి కరుణ తెలిపారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణపై కృష్ణా, గుంటూరు నియోజకవ ర్గంలోని జిల్లా కలెక్టర్లతో ఎన్నికల పరిశీలకులు కరుణ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. శాసనమండలి ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కరుణ సూచించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి హాజరయ్యారు. శాసనమండలి ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు అధికారులు, ఉద్యోగులను నియమించామన్నారు. ఎన్నికల సామాగ్రి అన్ని కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అపోహాలొద్దు.... చికెన్ ముద్దు..:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

## ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే గ్రుడ్లు, చికెన్ తినాలి

## అపోహలతో తినకుంటే పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లింది



రాయల్ జర్నలిజం (బాపట్ల) పిబ్రవరి 25 : చికెన్ అందరూ తినండి, అపోహలు వద్దు, ఎలాంటి హాని లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చికెన్ మరియు కోడి గ్రుడ్ల మేళా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్



వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్ తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు. అపోహలు మాని ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే చికెన్ తినాలని కలెక్టర్ చెప్పారు. చికెన్ తినడం వల్ల జీబీఎస్ వ్యాధి శోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అత్యధికమైన వేడిలో ఉడికించడం ద్వారా బ్యాక్టీరియా చనిపోతుందని చెప్పారు. ప్రజలు భయపడవద్దు, అపోహాలు మానండని తెలిపారు. అపోహలతో పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లిందని, అవగాహనతో చికెన్ వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పౌల్ట్రీ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుందేరు వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఫిబ్రవరి 25 : కుందేరు వాగు ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల పై రెవెన్యూ ,డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుందేరువాగు జిల్లాలో బాపట్ల, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలలో ప్రవహిస్తుందన్నారు. ఆయా మండలాల్లోని కుందేరు వాగు సర్వే పై తాసిల్దార్లను ఆరా తీశారు. కుందేలు వాగు బాపట్ల మండలంలో 97.20 ఎకరాలు, చీరాల మండలంలో 267 ఎకరాలు, చినగంజాం మండలంలో 460 ఎకరాలు, వేటపాలెంలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాగుకు ఇరువైపులా ఉద్యానవన పంటలు, వ్యవసాయ పంటలు వేసిన వారితో మాట్లాడి వాటిని తొలగించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.వాగుపై కట్టడాలు ఉన్నాయెడల వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.క ుందేరు వాగులో ఉన్న చెట్ల వేలం పై సంబంధిత డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆరా తీశారు. చెట్ల వేలంను త్వరితగతిన పూర్తి చేసి వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. వేలం ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మ త్తులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో కుందేరు వాగు ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ మురళి కృష్ణ, బాపట్ల



తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ, చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు, వేటపాలెం తాసిల్దార్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: డి.ఆర్.ఓ. జె.వెంకటరావు

కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 :తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రమైన మెక్లారిన్ హై స్కూల్ విజిట్ చేసిన కాకినాడ డి.ఆర్.ఓ. జె.వెంకటరావు. కాకినాడ డివిజన్ నందు గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి 67 పోలింగు కేంద్రాలు ఉన్నాయని ఈనెల 27 తారీఖున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించే పోలింగ్ మెటీరియల్ అందరికీ సక్రమంగా చేరే విధంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మెటీరియల్ అందరికీ సక్రమంగా అందిస్తున్నది లేనిది చూడడానికి సూపర్వైజింగ్ అధికారులను నియమించి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంట కాకినాడ ఆర్డిఓ ఎస్. మల్లిబాబు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలుకు భద్రతకు చర్యలు..:జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ తోట బాలకృష్ణ దంపతులు ను ఘనంగా సన్మానం



కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : తూర్పుగోదావరి జిల్లా తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమైఖ్య మరియు ది.ఓల్డ్ క్లాత్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన మహాజన సభజనరల్బాడీ మీటింగ్మాధవపట్నం, జమునానగర్ 2025 ఫిబ్రవరి 25 మంగళవారం ఉం? 9 గంటలకు ప్రారంభం అయింది బంధుమిత్రులు అందరూప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడా మహాజన సభ(జనరల్ బాడీ మీటింగ్) నిర్వహించినారు. తూర్పుగోదావరి జిల్లా తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమైఖ్య, ది.ఓల్డ్ క్లాత్ డీలర్స్ అసోసియేషన్ నిర్ణయించడం జరిగినది.ఈ మహాజన సభకు సభ్యులు జయప్రదం చెసినారు.సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండి, మన వ్యాపార కార్యకలాపములు అభివృద్ధి చేసుకుంటూసుఖసంతోషలతో ఉండాలని కోరుకుంటూ ఈ మహాజన సభ (జనరల్ బాడీ మీటింగ్) జరుపుకున్నారు.ఉదయం 9గం?లకు మీటింగ్ నకు సభ్యులు అందరూ హాజరు అయినారు.తూర్పుగోదావరి జిల్లా తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమైఖ్య మరియు ది. ఓల్డ్ క్లాత్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.గౌరవ సలహాదారులు. తోట త్రీమూర్తులు.,పాస్టర్. చిన్న సుబ్బారావు.,ఎ.రమా. కోత శ్వరరావు. ఆధ్వర్యంలో మహాజన సభజనరల్ బాడీ మీటింగ్ఘనంగా జరిగింది. నూతన కమిటీ మరియు సభ్యులు ప్రెసిటెంట్గా తోట బాలకృష్ణ. ను ,వైస్ ప్రెసిడెంట్గా అనపర్తి కిశోర్ కుమార్ ను,మరియునాయకుల వాసునుసెక్రటరీగా అనపర్తి వెంకట రమణను, జాయింట్ సెక్రటరీగా తోట శ్రీనివాసరావును,కోశాధికారిగా తోట వెంకట రమణమ్మను,సహాయ కోశాధికారిగా అనపర్తి ఇమానియేలు రాజునుకమిటీ నెంబర్లుగా తోట వెంకటేశ్వరరావును.అనపర్తి సత్తి బాబును ఎస్.కె.షరీష్ను,ఎం. శ్రీను నుఎం.శ్రీను ముత్రకేశ్ ను,అనపర్తి పట్టా ఏసును,అనపర్తి, త్రీమూర్తులును,తోట సుబ్రాహమణ్యంను,తోట వెంకటలక్ష్మిను,తోట లక్ష్మి పవన్గారు,వాప్టర్, లక్ష్మి పెదసుబ్బారారి,అనపర్తి రాజై హన్మంతరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అందరిని ఘనంగా సన్మానించారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వండి

కాకినాడ రూరల్/కరప (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : పట్టభద్రులైన ఓటర్లు విజ్ఞతతో మన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ఓటు చేయాలని రాష్ట్ర శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు కరప మండలం కరప గ్రామంలో మండల అధ్యక్షులు దేవు వెంకన్న మండల మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి బిజెపి నాయకులు కోటికలపూడి దుర్గారావు జనసేన కార్యకర్తలు తదితరులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రభుత్వం మంచి పనులు అనేకం చేస్తుందని డీఎస్సీ త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రకటిస్తారని అలాగే గుంతలు లేని రోడ్లు చేసిన మన మంచి కూటమి ప్రభుత్వం బలపరిచిన రాజశేఖరంను మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని మంచివాడు ఉదార స్వభావుడు మనందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి రాజశేఖరం పట్టభద్రులందరూ మంచి మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ చప్పిడి ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఎన్నికలకు 48 గంటల ముందు మద్యం దుకాణాలు ముసిఉంచాలి

కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : ఈ నెల 27 న ఆంధ్ర ప్రదేశ్ పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికలు జరుగుతున్నా దృష్ట్యా పోలింగ్ కు 48 గంటల ముందు నుండి అనగా 25 వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు , తేదీ 3-3-2025 న కూడా మద్యం విక్రయాల పై నిషేధం విధించి నందున మద్యం దుకాణాలను మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఎక్కడ మద్యం దుకాణాలు తెరవకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్లబ్బులు , స్టార్ హొటల్స్ ,రెస్టారెంట్లు , హొటల్స్ లో కూడా ఆయా తేదీలలో మద్యం అమ్మకూడదని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ సుందర్ కే ఓటు వేయాలి



తాళ్లరేవు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : తాళ్లరేవు మండలంలో ఉన్నటువంటి పట్టభద్రుల ఓటర్ లందరికీ అమలాపురం ఎమ్మెల్సీ ఇంచార్జ్ నల్లి బాలకృష్ణ మాట్లాడుతూ తాళ్లరేవు మండలంలో ఉన్నటువంటి పట్టభద్రులు అందరూ తమ ఓటును మాజీ ఎంపీ జి వి హర్ష కుమార్ కుమారుడు సుందర్ కు ఓటు వేయాలని కోరడం జరిగింది ప్రతి ఓటరు ఓటు వేసే ముందు సుందర్ యొక్క మేనిఫెస్టివల్ చూసి ఓటు వేయండి అని చెప్పడం జరిగింది

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : ప్రత్తిపాడు (మండలం) ప్రముఖ విద్యా సంస్థలలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరము కి మద్దతుగా ఎమ్మెల్యే నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచారంలో నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు మరియు పెద్ద ఎత్తున ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు.. స్థానిక ప్రవేట్ కళాశాలల లో మరియు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పని చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావేత్తలు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధికి ఓటేయాలని కోరారు. గత పాలన, ప్రస్తుత ప్రస్తుత పాలనను అంచనా వేసుకోవాలని అభివృద్ధివైపు, భావితరాల భవిష్యత్తు వైపు నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వమునకు అండగా ఉండాలని, ఎమ్మెల్యే కోరారు.. శాసనసభకు ఏ విధంగా అయితే మెజార్టీ ఇచ్చారో, శాసన మండల కి కూడా అదే మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను ఎమ్మెల్యే కోరారు.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరము కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. పరిశీలకులు మెట్ల రమణ బాబు మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గము ఎన్డీఏ కూటంకి కూటమి కి మద్దతుగా నిలవాలని కోరారు.. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు..

# సైబర్ క్రైమ్ ,కెరీర్ గైడెన్స్ పై ఐ. పి. ఎస్. ట్రైనీ అధికారి చే అవగాహన సదస్సు



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 25 : రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ %డ% సైన్స్ ఎం. బి. ఎ %డ% ఎం. సి. ఏ , పీ. జీ కళాశాలలో ఐ. పి. ఎస్ ట్రైనీ సుస్మితా రామనాథం చే సైబర్ క్రైమ్ మరియు కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. బలరాం తెలిపారు. కళాశాలలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐపీఎస్ ట్రైన్ సుస్మితా రామనాథన్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు . సైబర్ క్రైమ్ ఎక్కువగా మనీ ట్రాన్స్ఫర్ విషయాలలోనూ స్పామ్ కాల్స్, ఫేక్ లింకులు సైబర్ నేరాలకు దారి తీస్తాయని అన్నారు. ఫైబర్ నేరాలకు గురైన బాధితులు 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. విద్యార్థులు కెరియర్ పరంగా తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించాలని అన్నారు. ఇండియన్ పోలీస్ సర్వీసెస్ పై విద్యార్థులకు వీడియోలు ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి .బలరాం ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే .శశి కిరణ్ , కే .సత్యనారాయణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపకులు సాయిరాం, స్వామి, వెంకటరమణ, ఎం.ఎస్ రాజు, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌కు ప్రజా వేదిక- చంద్రబాబుకు..?- మైనస్ పాయింట్?




అమరావతి : ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి రాజీనామా వ్యవహారం తెలుగుదేశం పార్టీలో కాక పుట్టించింది. సొంత పార్టీలోనే దీనిపై వ్యతిరేకత ఎదురవుతోంది. క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అన్నీ కూడా జీవీ రెడ్డికి అండగా నిలిచినట్టే కనిపిస్తోంది- అందులో పోస్టింగ్స్‌ను బట్టి చూస్తే.సోమవారం సాయంత్రం ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి హోదాకు గుడ్‌బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామా చేశారు. ఏకంగా రాజకీయాల నుంచే తప్పుకొంటోన్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలోనూ చేరదలచుకోలేదనీ స్పష్టం చేశారు.ఆయన రాజీనామా- తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ కిందిస్థాయి క్యాడర్ దిగ్భ్రాంతికి గురైంది. ఆయనకు మద్దతుగా నిలిచింది. ఒక ఐఏఎస్ అధికారి కోసం తెలుగుదేశం పార్టీని ప్రాణప్రదంగా అభిమానించిన జీవీ రెడ్డి వంటి ఆత్మాభిమానం కలిగిన నాయకుణ్ణి వదులుకోవడం అత్యంత దురదృష్టకరం అంటూ ఐటీడీపీ విభాగం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు.పార్టీ కోసం జీవీ రెడ్డి అహర్నిశలు కష్టపడ్డారని గుర్తు చేస్తోన్నారు. ప్రభుత్వం మారినప్పటికీ 2019 నుండి 2024 మధ్య కాలంలో పని చేసిన కొంతరు అధికారుల తీరు మాత్రం మారలేదంటూ మండిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి ఐటీడీపీ సభ్యుడు కూడా కింద స్థాయి వరకు కష్టించి పని చేశారని, వారికి తగిన గుర్తింపు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉదని తేల్చి చెబుతున్నారు.పార్టీ అధిష్టానం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, లేకపోతే తీవ్ర నష్టం జరుగుతుందనీ అంటున్నారు. తన రాజీనామా నిర్ణయాన్ని జీవీ రెడ్డి పునరాలోచించుకోవాలనీ కోరుతున్నారు. ప్రజా వేదిక కూల్చివేత వ్యవహారం వైఎస్ జగన్ ప్రభుత్వానికి ఎలాంటి నష్టాన్ని తీసుకొచ్చిందో.. టీడీపీ సర్కార్‌కు జీవీ రెడ్డి రాజీనామా అంశం అలాంటి మైనస్ పాయింట్ అవుతుందంటూ అభిప్రాయపడు తున్నారు.జీవీ రెడ్డి రాజీనామా తరువాత ఏపీ ఫైబర్‌నెట్ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు పోస్టింగ్ ఇవ్వలేదు. సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. ఆయనను బదిలీ చేయాల ంటూ జీవీ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సకాలంలో స్పందిం చకపోవడమే రాజీనామాకు దారి తీసినట్లు చెబుతున్నారు.

# ఏపీలో పవర్ కట్స్- ఉక్కపోతకు రెడీ



అమరావతి :ఏపీలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రత రికార్డు స్థాయికి చేరుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే చోటు చేసుకుంటోన్న విద్యుత్ కోతలు దీనికి తోడవుతోన్నాయి. ఫలితంగా ఉక్కపోతకు గురి అవుతున్నారు జనం.ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు పగటి ఉష్ణోగ్రత చుక్కలు చూపిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. నడివేసవి నాటి వాతావరణాన్ని తలపిస్తోంది. ఫిబ్రవరి తొలి అర్ధభాగంలోనే రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 35 డిగ్రీలుగా నమోదవుతోందంటే.. మున్ముందు ఎలాంటి పరిస్థితులు ఎదురుకానున్నాయనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు.వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఏప్రిల్- మే నెలల్లో పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉండే అవకాశాలు లేకపోలేదు.ఈ నెల 14వ తేదీన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో దాదాపుగా 10కి పైగా వేర్వేరు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదు కావడం.. వచ్చే వేసవి తీవ్రత ఎలా ఉండబోతోందనే విషయాన్ని రుచి చూపించినట్టయింది. కోస్తా జిల్లాల్లో గాలిలో తేమశాతం 45 నుంచి 70 శాతం వరకు ఉండగా.. ఈ సంఖ్య రాయలసీమలో 25 నుంచి 45 శాతంగా రికార్డయింది.పొడి వాతావరణం కారణంగా ఎండ తీవ్రత అధికంగా ఉంటోందని విశాఖపట్నంలోని భారత వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. బంగాళాఖాతం మీదుగా వీస్తోన్న వేడి గాలుల వల్ల పొడి వాతావరణం నెలకొంటోంది. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని, మార్చి మొదటివారంలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరువ కావొచ్చని అంచనావేసింది.దీనికి అనుగుణంగా రాయలసీమ జిల్లాల్లో వేడి తీవ్రత రోజురోజుకూ అధికమౌతూ వస్తోంది. అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో నమోదవుతున్న పగటి ఉష్ణోగ్రత 36 డిగ్రీలు పైమాటే. ఆదోని, మంత్రాలయం, పత్తికొండ.. నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఉష్ణోగ్రత అధికంగా ఉంటోంది.

# టాటా క్యాపిటల్ ఐపీవోకు బోర్డు గ్రీన్ సిగ్నల్.. రయ్‌మని పెరిగిన టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేర్ ధర..!




అమరావతి : టాటా గ్రూపు నుంచి 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టగా 20 ఏళ్ల తర్వాత ఆ గ్రూప్ నుంచి మరో సంస్థ పబ్లిక్ ఆఫర్‌కు రాబోతోంది. టాటా క్యాపిటల్ ఐపీవోకు ప్రణాళికలకు ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. టాటా గ్రూప్ నుంచి చివరిగా 2023 నవంబర్లో టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఆఫర్‌కు వచ్చింది. టాటా క్యాపిటల్ ఐపీఎవోకు వస్తుందనే సమాచారంతో.. అందులో వాటా ఉన్న టాటా క్యాపిటల్ షేర్ల ధర పెరిగింది. టాటా గ్రూప్ నుంచి మరో కంపెనీ స్టాక్ మార్కెట్లోకి అడుగుపె ట్టనుంది. టాటా క్యాపిటల్ ఐపీవో ప్రణాళికలకు ఆ సంస్థ బోర్డు మంగళవారం ఆమోదం తెలిపింది. టాటా గ్రూప్ నుంచి దాదాపు రెండు దశాబ్దాల క్రితం టీసీఎస్ ఐపీవోకు రాగా.. చివరిగా 2023 నవంబర్లో టాటా టెక్నాలజీస్ ఐపీవోకు వచ్చింది. ఐపీవో ప్రణాళికలో భాగంగా ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీ అయిన టాటా క్యాపిటల్ 23 కోట్ల కొత్త షేర్లను జారీ చేయను ంది.టాటా క్యాపిటల్ పబ్లిక్ ఆఫర్‌కు ఆ సంస్థ బోర్డు ఆమోదం తెలపడంతో.. టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేర్ ధర 8 శాతం పెరిగింది. మంగళవారం నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో టాటా ఇన్వెస్ట్‌మెంట్ షేరు ధర రూ.6,220.75కు చేరుకుంది. బ్యాంకింగ్ యేతర ఆర్థిక సేవలు అందించే టాటా క్యాపిటల్.. గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌కు అనుబంధ సంస్థగా పనిచేస్తోంది.ప్రస్తుతం టాటా క్యాపిటల్‌లో టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ కు 2% కంటే ఎక్కువ వాటా ఉండగా.. టాటా సన్స్‌కు 93% వాటా కలిగి ఉంది. ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా టాటా క్యాపిటల్‌లో టాటా సన్స్ వాటా తగ్గనుంది. అయితే ఇది ఎంత మేర తగ్గనుందనేది తర్వాత తేలనుంది.రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే టాటా క్యాపిటల్‌ను అప్పర్ లేయర్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా వర్గీకరించి ంది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా సెప్టెంబర్ 2025 నాటికి ఈ సంస్థ పబ్లిక్‌గా మారాల్సి ఉంటుంది.టాటా ఇన్వెస్ట్‌మెంట్ స్టాక్ గత ఐదేళ్లలో 588.12 శాతం పెరగడం గమనార్హం. స్వల్ప కాలానికి చూస్తే.. ఈ స్టాక్ ఒక ఏడాదిలో 12 శాతం తగ్గగా.. ఆరు నెలల్లో 2 శాతం పెరిగింది.

టాటా క్యాపిటల్ ఐపీవో వివరాలు:టాటా క్యాపిటల్ ఐపీవోలో భాగంగా.. 10 రూపాయల ముఖ విలువ కలిగిన 23 కోట్ల విలువైన కొత్త షేర్ల జారీ చేస్తారు. మిగిలిన షేర్లలో కొన్ని ప్రస్తుత, అర్హత ఉన్న షేర్‌హోల్డర్ల ద్వారా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తారు. ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ పరిమా ణం, షేర్లు అమ్మే ఇన్వెస్టర్లు ఎవరనేది ఇంకా వెల్లడించలేదు. టాటా క్యాపిటల్‌ను 2007లో ఏర్పాటు చేశారు. హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, ఆస్తి తనఖా రుణాలు లాంటి వివిధ రకాల రుణాలను ఈ సంస్థ అందిస్తుంది. వెల్త్ మేనేజ్‌మె ంట్, పెట్టుబడి సేవలను కూడా టాటా క్యాపిటల్ అందిస్తుంది. టాటా క్యాపిటల్ బోర్డు.. ఐపీవో ప్రణాళికలను ఆమోదించడ ంతోపాటు.. రూ.1504 కోట్ల రైట్స్ ఇష్యూకు సైతం ఆమోదం తెలిపింది. ఐపీవోకు రావడానికి ముందు సంస్థ యొక్క క్యాపిటల్ బేస్ బలోపేతం కావడానికి ఇది దోహదం చేస్తుంది.

# ఏపీ, తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్.. అకౌంట్‌లలోకి డబ్బులు, కీలక ఆదేశాలు



అమరావతి : అగ్రిగోల్డ్ బాధితులకు ఎట్టకేలకు ఊరట దక్కింది. అగ్రిగోల్డ్ ఆస్తుల పంపిణీకి మార్గం సుగమం అయ్యింది. . నాంపల్లి ప్రత్యేక కోర్టు అనుమతించింది. ఏళ్ల నిరీక్షణ తరువాత డిపాజిటర్లకు ఊరట దక్కిందనే చెప్పాలి.. బాధితులకు రూ.6 వేల కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈడీ నుంచి ఏపీ సీఐడీకి ఆస్తుల బదిలీ చేసి ఆ తర్వాత డబ్బుల్ని పంపిణీ చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటూ పలు రాష్ట్రాల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట దక్కింది. ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంచేందుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈ విషయాన్ని ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ.6 వేల కోట్ల ఆస్తుల్ని అగ్రిగోల్డ్ బాధితులకు పంపిణీ చేయనున్నారు. నాంపల్లి కోర్టులో గతేడాది డిసెంబర్ నెలలో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది.. అయితే గత శు క్రవారం ఆస్తులు పంచేందుకు అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి బదిలీ చేస్తారు.అగ్రిగోల్డ్ సంస్థ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటుగా ఒడిశా, కర్ణాటక, అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రజల నుంచి రూ.వందల కోట్ల డిపాజిట్లు వసూలు చేసిన సంగతి తెలిసిందే. అయితే లాభాలు ఇవ్వకుండా మోసం చేయడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో 2015లో కేసులు నమోదు చేశారు. అగ్రిగోల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పనిచేయడంతో.. ఏపీ సీఐడీ విచారణకు ఆదేశించింది. 2018లో నిధులు మళ్లింపు కోణం ఉండటంతో ఈడీ కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.ఆ సమయానికి మార్కెట్ ప్రకారం అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన రూ.4141.2 కోట్ల విలువైన 2,310 ఆస్తులను ఈడీ జప్తు చేసింది. మొత్తం 2,310 ఆస్తుల్లో.. 2,254 అగ్రిగోల్డ్ ఆస్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా.. తెలంగాణలో 43, కర్ణాటకలో 11, ఒడిశాలో 2 ఉన్నాయి. అయితే అప్పటికే ఏపీ సీఐడీ కూడా ఈ ఆస్తులను జప్తు చేసింది. కానీ ఈడీ తాము జప్తు చేసిన ఆస్తుల్ని బాధితులకు అందించేలా అనుమతి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించగా.. కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అగ్రిగల్డ్‌కు సంబంధించి మొత్తం రూ.4141.2 కోట్ల ఆస్తుల్లో నుంచి రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి బదిలీ చేస్తారు. ప్రస్తుత మార్కెట్ ప్రకారం వీటి విలువ దాదాపు రూ.6 వేల కోట్లు ఉంటుందని అంచనా వేస్తుర్రు. 'ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-1999' ను బాట్టి ఆస్తులను సీఐడీ వేలం వేస్తుంది.. అలా వచ్చిన డబ్బును అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు పంపిణీ చేయనుంది. అయితే చాలామ ంది బాధితులకు గతంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంత నిధులను అందజేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ బదిలీ చేసిన ఆస్తులను విక్రయించిన తర్వాత ప్రభుత్వం తాను అంద జేసిన నిధులను మినహాయించుకొని మిగతావి చెల్లించనున్నట్లు సమాచారం. మొత్తం మీద అగ్రిగోల్డ్ బాధితులకు త్వరలోనే డబ్బుల్ని అకౌంట్‌లలో జమ చేయనున్నారు.

# బాబోయ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష.. వద్దే వద్దు! పీజీసెట్‌ను వ్యతిరేకిస్తున్న విద్యార్థులు.. కారణం ఇదే



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. దీంతో యేటేటా పీజీ ప్రవేశాలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఒకప్పుడు సీట్లన్నీ నిండిపోయి కళకళలాడిన యూనివర్సిటీలు.. ఇప్పుడు సరైన చేరికలులేక వెలవెలబోతున్నాయి. ముఖ్యంగా కొన్ని కోర్సుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. విద్యార్థుల ప్రవేశాలు లేకపోవడంతో బోసిపోయి మనుగడ కోసం పోరాటం చేస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని దాదాపు అన్ని యూనివర్సిటీల్లో రాజకీయాలు వేళ్లూనుకున్నాయి. పైగా అవినీతి ఉండనే ఉంది. ఉమ్మడి ప్రవేశాలతో పెద్దఎత్తున నష్టం జరుగుతుందని, ఆయా వర్సిటీలకే పీజీ ప్రవేశాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తే మంచిదనే అభిప్రాయం అటు విద్యార్థులతోపాటు ఇటు ప్రొఫెసర్లలోనూ వ్యక్తమవుతోంది. అలాగే కోర్సుల ప్రక్షాళనపైనా దృష్టి సారించి నైపుణ్యాభివృద్ధితోపాటు ఉపాధికి ఊతమిచ్చే చర్యలు తీసుకోవాలని విన్నపాలు వస్తున్నాయి.నిజానికి, 2019 వరకు రాష్ట్రంలోని ఆయా యూనివర్సిటీలే ప్రత్యేకంగా పీజీ సెట్‌లు నిర్వహించేవి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ వాటికి స్వస్తి పలికి రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు కలిపి ఒకే ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకువచ్చింది. 2020-21లో తొలిసారిగా ఏపీ పీజీసెట్ నిర్వహించింది. అలా ఇప్పటి వరకు నాలుగు సార్లు అన్ని యూనివర్సిటీలకు కలిపి ఉమ్మడిగా పీజీసెట్‌లు నిర్వహించారు. అయితే దరఖాస్తు చేసుకున్నా విద్యార్థులు పరీక్షకు హాజరుకాకపోవడం, హాజరైనా సరైన కోర్సును ఎంపిక చేసుకోలేకపోవడం, దగ్గరలోని వర్సిటీలో చేరేందుకు అవకాశం లేకపోవడం, వ్యయభారం పెరగడం.. ఇలా పలుకారణాల వల్ల యూనివర్సిటీల్లో పీజీ ప్రవేశాలు కుంటుపడ్డాయి.దీంతో సుదీర్ఘ చరిత్రగల ఎస్వీయూతో సహా పలు యూనివర్సిటీల్లో ప్రవేశాలు అడుగంటుకున్నాయి. పలు కోర్సులు ఏకంగా మూతపడ్డాయి కూడా. కొన్నింటిలో విద్యార్థుల సంఖ్య పదికి మించకపోవడం, మరికొన్ని విభాగాల్లో ప్రొఫెసర్లు తప్ప విద్యార్థులు లేరన్న విమర్శలు కూడా వస్తున్నాయి.

శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఇలా..

శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో 28 విభాగాలు 50 కోర్సులున్నాయి. ఇందులో 5,700 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ఎంబీఏ, ఎంసీఏ, నర్సింగ్, ఇంజినీరింగ్, ఫార్మసీ వంటి కోర్సులు కాకుండా పీజీ కోర్సుల్లో మాత్రమే 984 సీట్లు ఉన్నాయి. 2019-20 సంవత్సరంలో చివరి సారిగా ఎస్వీఎంవీవీ పీజీసెట్ నిర్వహించారు. 2020 తర్వాత ఉమ్మడి ప్రవేశ పరీక్ష రావడంతో కోరుకున్న కోర్సుల్లో ప్రవేశాలు దొరక్క విద్యార్థులు నిరాశ చెందుతున్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షను రద్దు చేసి.. యూనిర్సిటీలకు ప్రత్యేకంగా పీజీసెట్‌లు నిర్వహహించేందుకు అనుమతి ఇస్తే పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని విద్యా నిపుణులు అంటున్నారు.

# అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం.. ముగ్గురు భక్తులు మృతి!



అమరావతి : ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద భక్తులపై మూకుమ్మడిగా దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు తీవ్రంగా గాయడపి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శివరాత్రి సందర్భంగా ఆలయానికి వెళ్తుండగా ఏనుగులు దాడికి పాల్పడ్డాయి. బాధితులంతా రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డపోడుకు చెందిన భక్తులుగా గుర్తించారు. ఏనుగుల దాడి ఘటనలో గాయపడిన వారిని స్థానికులు దవాఖానకు తరలించారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం వై కోట సమీపం గుండాల కోనలోని శివాలయం స్థానికంగా చాలా ప్రసిద్ధి. యేటా ఇక్కడికి శివభక్తులు వస్తుంటారు. బుధవారం శివరాత్రి కావడంతో గుండాల కోన అటవీ ప్రాంతం గుండా 14 మంది శివ భక్తులు సోమవారం రాత్రి దర్శనానికి కాలి నడకన బయలుదేరి వెళ్లారు. అయితే మార్గం మధ్యలో ఏనుగుల గుంపు దాడి చేసింది. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. గుండాల కోన నుంచి తలకోన వెళుతుండగా ఏనుగులు దాడి చేశాయి. మృతులు ఉర్లగడ్డ పోడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. దాడి నుంచి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలతో బయట పడ్డారు. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితిని పరిశీలిస్తున్నారు.గుండాలకోనలో ఉన్న మల్లేశ్వరాలయంలో మహాశివరాత్రిని ఘనంగా జరుపుకుం టారు. మంగళవారం 5 వేల మందికి అన్నదానం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆలయానికి వెళుతున్న వారిపై ఏనుగులు దాడి చేశాయి. గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న అలయాలను దర్శించుకునే భక్తులకి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్ కు దిశానిర్దేశం చేశారు.

# ట్రంప్ బిగ్ యూటర్న్-ఉక్రెయిన్ కు హ్యాండ్-రష్యాకు మద్దతు..!



న్యూఢిల్లీ : రష్యా-ఉక్రెయిన్ మధ్య మూడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి పరోక్షంగా అమెరికా కూడా ఓ కారణం. ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత ఆ దేశానికి అండగా నిలిచిన అమెరికా.. భారీ ఎత్తున నిధులు, ఆయుధాలు సరఫరా చేసింది. దీంతో ఉక్రెయిన్ రష్యాతో ఇన్నాళ్లూ దీటుగా పోరాడుతూ వస్తోంది. అయితే అమెరికా ప్రభుత్వం మారడంతో ఆ ప్రభావం రష్యా-ఉక్రెయిన్ మీద పడింది. బైడెన్ స్థానంలో అధ్యక్షుడైన ట్రంప్.. ఇప్పుడు ఉక్రెయిన్ కు వరుస షాకులిస్తున్నారు.ఇన్నాళ్లూ అమెరికాతో పాటు పాశ్చాత్య దేశాల అండ చూసుకుని రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్ కు ఎదురుదెబ్బలు మొదలయ్యాయి. దీంతో రష్యాతో యుద్ధం ముగించేందుకు సైతం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనంతటికీ ప్రధాన కారణం అమెరికాలో అధ్యక్షుడైన డొనాల్డ్ ట్రంపే. ఇప్పటికే రష్యాతో విభేదాలను పక్కనబెట్టేసి పుతిన్ కు స్నేహ హస్తం అందిస్తున్న ట్రంప్.. ఉక్రెయిన్ కు తాజాగా మరో షాకిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కాల్పుల విరమణకు మద్దతుగా ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అమెరికా అండగా నిలిచింది. తద్వారా రష్యా వాదనకు మద్దతు పలికింది. దీంతో సహజంగానే ఉక్రెయిన్ కు భారీ షాక్ తగిలినట్లయింది. ఇదే ఐక్యరాజ్యసమితిలో గతంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాల్లో ఉక్రెయిన్ కు అండగా నిలిచిన అమెరికా ఇప్పుడు రూటు మార్చి ఇలా రష్యాకు మద్దతివ్వడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.అయితే ఉక్రెయిన్, దాని యూరోపియన్ మిత్రదేశాలు ప్రవేశపెట్టిన ఈ తీర్మానం తీర్మానానికి ఐరాస సాధారణ సభ అనుకూలంగా ఓటు వేసింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 93 ఓట్లు రాగా వ్యతిరేకంగా 18 ఓట్లు వచ్చాయి. మరో 65 మంది గైర్హాజరయ్యారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై రష్యాకు మద్దతు ఇచ్చిన వారిలో దాని మిత్రదేశాలు బెలారస్, ఉత్తర కొరియా, సూడాన్ ఉన్నాయి.

# వారెవ్వా.. ఫోటో అదిరిపోయిందిగా.. ఒకే ఫ్రేమ్‌లో చంద్రబాబుతో డాక్టర్‌గారు.. 30 ఏళ్ల తర్వాత అట



అమరావతి : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుదీర్ఘకాలం తర్వాత కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన దగ్గుబాటి తాను రాసిన 'ఆది నుంచి నేటి వరకు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా చంద్రబాబును ఆహ్వానించారు. చంద్రబాబు నివాసానికి దగ్గుబాటి రావడం సుదీర్ఘ కాలం తర్వాత ఇదే తొలిసారి అంటున్నారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత దగ్గుబాటి చంద్రబాబు ఇంటికి వెళ్లారని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు కలిశారు. తాను రచించిన 'ఆది నుంచి నేటి వరకు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి చంద్రబాబును ఆహ్వానించారు. అయితే ఈ కార్యక్రమానికి ఇప్పటికే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆహ్వానించారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు.. తాజాగా ఏపీ సీఎంకు కూడా ఆహ్వానం పలికారు. మార్చి 6న విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఉదయం 10.30 గంటలకు పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత చంద్రబాబు నివాసానికి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వెళ్లారని.. ఇద్దరి కలయిక జరిగిందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరరావులు తోడల్లుళ్లు.2022లో మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా.. చంద్రబాబు వెళ్లి పరామర్శించారు. వీరిద్దరు అప్పుడప్పుడు కుటుంబానికి సంబంధించిన కార్యక్రమాల్లో తప్ప బయట పెద్దగా కలిసిన సందర్భాలు లేవనే చెప్పాలి. దీనికి కారణాలు లేకపోలేదు.. 1995లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే వరకు ఇద్దరు తోడల్లుళ్ల మధ్య సత్సంబంధాలే ఉన్నాయి. ఆ తర్వాత రాజకీయ పరిణామాలు మారడంతో దగ్గుబాటి వెంకటేశ్వర్లు, పురంధేశ్వరి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పురందేశ్వరి 2014 నుంచి 2019 వరకు యూపీఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా కీలక బాధ్యతల్లో ఉన్నారు.రాష్ట్ర విజభన తర్వాత పరిస్థితి మారిపోయింది.. దీంతో దగ్గుబాటి పురంధేశ్వరి బీజేపీలో చేరారు. అయితే దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కుమారుడు హితేష్ చెంచురాం మాత్రం 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో పర్చూరు నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీచేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు చేతిలో ఓడారు. ఆ తర్వాత దగ్గుబాటి వెంకటేశ్వరావు, ఆయన కుమారుడు హితేష్ రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. పురంధేశ్వరి మాత్రం బీజేపీలో కొనసాగుతున్నారు.. ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా, రాజమహేంద్రవరం ఎంపీగా ఉన్నారు. ఇటీవల కాలంలో దగ్గుబాటి, నారా, నందమూరి కుటుంబాలు తరచూ కలుస్తున్నాయి. అయితే దగ్గుబాటి వెంకటేశ్వరరావు చాలా కాలం తర్వాత చంద్రబాబు నివాసానికి వెళ్లడం ఆసక్తికరంగా మారింది.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు.. ప్రయాగ్‌రాజ్‌లో ఏపీ మంత్రుల పరిశీలన



అమరావతి : 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుగానే ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలోని అధికారులు ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ఏర్పాట్లను అధ్యయనం చేస్తున్నారు. ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆద్వర్యంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఉదయం ప్రయాగ రాజ్ చేరుకున్నారు. అక్కడి భారీ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేక బృందంగా ఏర్పడి, వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు.

**కుంభమేళా కమాండ్ కంట్రోల్ రూం సందర్శనం**

సోమవారం సాయంత్రం, మంత్రి నారాయణ బృందం కుంభమేళా అథారిటీ ఆఫీసును సందర్శించింది. ఈ సందర్భంగా కుంభమేళా ఆఫీసర్ విజయ్ కిరణ్ ఆనంద్ కుంభమేళా నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలను ఏపీ బృందానికి వివరించారు. కుంభమేళాలో జరిగే అంతర్రాష్ట్ర కదలికలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, ఘాట్‌ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, స్వచ్ఛత, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్ల లాంటి పలు అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా, కుమార్స ఘాట్, త్రివేణీ సంగమం, మహాదేవి ఘాట్ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించిన ఏపీ బృందం, భవిష్యత్తులో గోదావరి పుష్కరాల్లో ఇటువంటి అధునాతన పద్ధతులను అనుసరించేందుకు చర్చించింది.

**స్నాన ఘాట్ల వద్ద భద్రతా పరిశీలన**

అనంతరం, ప్రధాన ఘాట్‌ల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అక్కడి అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. కుంభమేళా సమయంలో కోట్లాదిమంది భక్తులు గంగానదిలో పవిత్ర స్నానం చేస్తారు. అందుకే, రద్దీ నియంత్రణ, ఎమర్జెన్సీ సేవలు, వరద ప్రవాహ నియంత్రణ, డిజిటల్ సర్వీల గురించి ఏపీ బృందం లోతుగా అధ్యయనం చేసింది. ఈ పర్యటన ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ, "గోదావరి పుష్కరాలుకుంభమేళాకు సమానమైన వేడుక. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఏర్పాట్లు చేస్తాం" అని తెలిపారు.ప్రత్యేకంగా ట్రాఫిక్ కంట్రోల్, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లలో ఉత్తమ విధానాలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని వెల్లడించారు. గోదావరి పుష్కరాలుభవిష్యత్తు ప్రణాళిక, భక్తులకు సురక్షిత ఘాట్లు, రద్దీ నియంత్రణకు డిజిటల్ టికెటింగ్, మొబైల్ అప్లికేషన్లు.. సీసీ కెమెరాలతో పూర్తి భద్రతా పర్యవేక్షణ, వనరుల సమర్థవంతమైన వినియోగం, పర్యావరణ పరిరక్షణ చర్యలు.. లాంటి అంశాలను ఈ పరిశీలన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోంది. కుంభమేళా అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, గోదావరి పుష్కరాలను దేశంలోనే ఆదర్శ పుష్కరాలుగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు.2027 గోదావరి పుష్కరాలు భక్తుల కోసం మరింత భద్రతగా, మరింత సౌకర్యంగా సాగేందుకు ప్రభుత్వం ముందస్తుగా చేపడుతున్న ఈ అధ్యయనం, రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు దోహదం చేయనుంది. ఈ పర్యటన ద్వారా ఏపీ ప్రభుత్వం పుష్కరాలను సాంకేతికంగా, నిర్వహణా పరంగా మరింత సమర్థవంతంగా చేయడానికి అవసరమైన కీలకమైన అంచనాలను సిద్ధం చేసుకుంటోంది.

# తిరుమల శ్రీవారి దర్శన టోకెన్లు.. అమ్మో 20 నిమిషాల్లో 4.8 లక్షల టోకెన్లు!



అమరావతి :తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు ప్రతి రోజూ వస్తుంటారు. ఈ క్రమంలో మే నెలకు సంబంధించిన దర్శన టోకెన్లను విడుదల చేసిన సంగతి తెలిసిందే. శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవల వంటి టోకెన్లను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. అయితే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల చేయగా.. కేవలం 20 నిమిషాల్లోనే 4.8 లక్షల టికెట్లు బుక్ చేసుకున్నారు.తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు. టీటీడీ ప్రతి నెలా ఆన్‌లైన్‌లో దర్శనం, ఆర్జిత సేవల టోకెన్లను విడుదల చేస్తోంది. అయితే మే నెలకు సంబంధించి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లను టీటీడీ విడుదల చేసింది. అయితే ఈ టికెట్లు హాట్ కేకుల్లా బుక్ అయ్యాయి. సోమవారం రోజు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లను ఒక్కరోజే 4.8 లక్షలు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ టోకెన్లు కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే అన్నింటినీ స్వామివారి భక్తులు బుక్ చేసుకున్నారు. టీటీడీ ఖజానాకు దాదాపు రూ.12.24 కోట్లకుపైగా ఆదాయం సమకూరిందని చెబుతున్నారు.అంతేకాదు మే నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి అంగ ప్రదక్షణ టోకెన్లు విడుదల చేసిన రెండు నిమిషాల వ్యవధిలోనే భక్తులు కొనుగోలు చేశారు. అంతేకాదు వయోవృద్ధులు, వికలాంగుల దర్శన టోకెన్లను సైతం కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే భక్తులు బుక్ చేసుకున్నారు. ప్రస్తుతం శ్రీవాణి దర్శన టోకెన్లు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.. టీటీడీ రోజుకి 500 చొప్పున 15 వేల టిక్కెట్లను టీటీడీ విడుదల చేస్తోంది. శ్రీవాణి టిక్కెట్ల విక్రయాలు పూర్తయితే టీటీడీ ఖజానాకు రూ.15.75 కోట్ల ఆదాయం వస్తుంది.

**తిరుమలలో క్షేత్రపాలకుడికి అభిషేకం**

తిరుమలలోని గోగర్భం సమీపంలో వెలసిన రుద్రుని రూపమైన క్షేత్రపాలకుడికి మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26వ తేదీన ఘనంగా అభిషేకం నిర్వహిస్తారు. రుద్రుడు తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా ఇక్కడ అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ముందుగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటలకు సుగంధ ద్రవ్యాలతో క్షేత్రపాలకునికి అభిషేకం చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

**చంద్రప్రభ వాహనంపై శ్రీ కల్యాణ శ్రీనివాసుడి వైభవం**

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చంద్రప్రభ వాహనంపై వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను నివారిస్తుంది. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# TVK First Anniversary: Prashant Kishor To Meet Thalapathy Vijay In Mahabalipuram



Weeks after meeting actor-turned-politician Vijay, Jan Suraaj Party founder and political strategist Prashant Kishor will be in Chennai to attend the Tamilaga Vettri Kazhagam's first anniversary.TVK, founded on the principles of love, concern, and selfless service, has seen significant growth over the past year, according to a statement issued by Anand, a former MLA from Puducherry. He attributed the party's rising popularity to the strong support of the people, who have embraced TVK's vision and ideology.The anniversary event is expected to witness several political leaders joining TVK in Vijay's presence. Among them is B. Kaliyammal, former women's wing leader of Naam Tamilar Katchi (NTK). Vijay officially launched TVK on February 2, 2024, positioning the party as a force against corruption and divisive politics, the IANS reported citing sources.Prashant Kishor's involvement with TVK has been a topic of interest. He met Vijay on February 10 and 11, signaling the actor-politician's serious intent for the upcoming assembly elections. While Kishor will not serve as a consultant, he will act as a political advisor through TVK's general secretary, Aadhav Arjuna. However, the party has not yet made an official announcement over this association. TVK spokesperson Raj Mohan stated that any such announcement would come directly from the party head.With Kishor's addition, TVK now has three political consultants working ahead of the 2025 Assembly elections. While some view Kishor's involvement as a significant boost for Vijay's political debut, others caution that multiple consultants could lead to conflicting viewpoints.Political analyst A Mani highlighted the importance of experienced manpower for a party entering elections for the first time. He noted that Kishor's extensive experience in electoral strategy since 2014 would be a valuable asset for TVK. Kishor previously worked with the DMK during the 2021 elections before stepping away from election strategizing to establish the Jan Suraaj Party.

# Eye on 2028? DK Shivakumar Works on Congress' 2023 Poll Setbacks

Karnataka Deputy Chief Minister DK Shivakumar on Monday gave a clarion call to all the party candidates, who lost the 2023 election, to gear up for the 2028 election.According to Shivakumar, an internal survey has suggested that 60 of the defeated Congress candidates are likely to win the next election."As many as 60 candidates who lost the previous assembly election are said to win in the coming election according to an internal survey. In this backdrop, we have asked our unsuccessful candidates to prepare for 2028," he said addressing a press conference after a meeting with the defeated candidates."We heard their concerns and deliberated on the preparations for the local body elections and the 2028 elections. We have given clear instructions to the defeated candidates to be proactive," the Deputy CM said.He said the party is also preparing an action plan in consultation with the All India Congress Committee (AICC) on building the party in the remaining 20 constituencies, where party lost."We will call for another meeting of winning and losing candidates of the Lok Sabha elections. The unsuccessful candidates of the 2023 elections have worked for party building, Lok Sabha elections and cooperative society elections.

# Ex-CM Atishi, 10 Other AAP MLAs Suspended On Day 2 Of Delhi Assembly



11 Aam Aadmi Party (AAP) MLAs including former Chief Minister Atishi were suspended from the Delhi Assembly by speaker Vijender Gupta for sloganeering during LG VK Saxena's address.AAP MLAs were demanding an explanation for allegedly removing and replacing Dr BR Ambedkar and Freedom fighter Bhagat Singh's photos with Prime Minister Narendra Modi's picture from Chief Minisiter's Office.Leader of Opposition in the Delhi Assembly Atishi with other AAP MLAs Reacting to the chaos, speaker Vijender Gupta suspended Opposition MLAs including, LoP Atishi and Gopal Rai.The marshalls escorted Atishi, Gopal Rai, Sanjeev Jha, Vishesh Ravi, Anil Jha, and Jarnail Singh, who then staged a protest outside the Delhi Assembly.AAP MLAs also raised slogans against BJP and how it is muting the Opposition's voice.It all started when Leader of Opposition Atishi and a few AAP MLAs went to CM Rekha Gupta's room on Monday to discuss the plan and remind Chief Minister of her party's manifesto (BJP manifesto for Delhi Assembly Elections 2025) and Prime Minister's promise to give Rs 2500 per month to each woman of Delhi.At that time, a picture was clicked showing Baba Ambedkar and Bhagat Singh's photos replaced with Mahatma Gandhi, President Murmu and PM Modi's photos from the wall behind the Chief Minister's chair.Reacting to the controversy, BJP said, that AAP is only trying to defame new Chief Minister. Baba Saheb and Bhagat Singh ji's photos are on another wall.

# Emergency Evacuation: Delta Flight 876 Faces Distressing Smoke Incident




In a concerning development, a Delta Air Lines flight bound for South Carolina had to make an abrupt return to Atlanta due to a smoky haze that permeated the cabin. This incident, involving Flight 876, necessitated the evacuation of all 99 passengers and crew members using emergency slides upon the aircraft's return to Hartsfield-Jackson Atlanta Interna tional Airport. Fortunately, there were no injuries reported as a result of this mishap. This event adds to a troubling series of incidents involving flights operated by the airline.A representative from Delta Air Lines addressed the situation, stating, "The flight crew followed procedures to return to Atlanta when haze inside the aircraft was observed after departure." The presence of smoke within the cabin is a serious safety concern, prompting immediate action and investigation to ensure the well-being of everyone on board. The Federal Aviation Administration has announced its intention to investigate the circumstances surrounding this event, highlighting the gravity of the situation.Adding context to the incident, footage circulating on social media shows passengers attempting to shield themselves from the smoky conditions inside the cabin before the plane made its return to Atlanta. The visual evidence underscores the distressing nature of the incident and the immediate threat it posed to those on board.This is not the first time Delta Air Lines has encountered issues with smoky conditions on its flights. Two days prior to the incident with Flight 876, another Delta flight en route to Los Angeles had to be diverted due to a similar problem. Furthermore, there was a report of another Delta flight that ended up crash landing and flipping over in Toronto, Canada. These successive incidents raise concerns about the safety protocols and conditions of Delta Air Lines' flights, prompting a closer examination by aviation authorities.In light of these events, the aviation community and passengers alike await the findings of the FAA's investigation. The recurrence of such incidents is alarming and calls for a comprehensive review of the airline's safety measures and emergency response procedures. The safety of passengers and crew members remains the utmost priority, and it is essential that steps are taken to prevent such occurrences in the future.

# Actress Madhavi Latha Caught in Legal Storm Fans Stunned!



Actress Madhavi Latha, who is well-known for her Telugu film appearances and her BJP membership, is currently embroiled in a legal dispute. After receiving complaints regarding her remarks during the New Year's celebrations at JC Park on December 31, a case has been filed against her in Tadipatri, Anantapur district. The Tadipatri town CI, Sai Prasad, filed a complaint against Madhavi Latha after the SC Corporation State Director, Kamalamma, said that her comments were insulting to women.The dispute started when Madhavi Latha objected to a gathering hosted by Tadipatri Municipality chairman JC Prabhakar Reddy, who advised women not to go to JC Park because of purportedly horrible activities. In a forceful reply, Prabhakar Reddy accused Madhavi Latha of abusing her and raising doubts about her involvement with the BJP. Additionally, he made disparaging statements about her, which she found quite offensive. Madhavi Latha then complained about Prabhakar Reddy's remarks to the Telugu Movie Artistes Association (MAA), the Women Commission, and the Human Rights Commission.The legal issues Madhavi Latha is facing go beyond this incident. Earlier in 2024, she was criticized and sued for allegedly offending religious feelings by pointing an arrow at a mosque during a Ram Navami ceremony. Section 295-A of the Indian Penal Code was used to file a formal complaint against her. Another charge was brought against her as a result of her involvement in a dispute over voter ID checks during the Lok Sabha elections.Madhavi Latha's admirers are shocked by the scandals and worried about her future in politics and film. She has attempted to apologise and provide clarification for some of her actions, but she still faces criticism from the public and legal issues. Her supporters are keeping a close eye on her while she works through these difficult problems in the hopes that a solution will be found that will enable her to carry on with her work without any more difficulties.

# India's Jaishankar Urges Bangladesh to Stop Blaming for Tensions Amid Political Turmoil

ndia's External Affairs Minister, S Jaishankar, has voiced significant concern over the continuous anti-India sentiments expressed by members of Bangladesh's temporary administration. During a meeting in Muscat with Bangladesh's Foreign Affairs Adviser, Towhid Hossain, Jaishankar highlighted the need for Dhaka to cease attributing every problem to India. This dialogue underscores a tension between the two nations, contrasting sharply with their historically strong ties since Bangladesh's independence in 1971.The tension arises amidst political turmoil in Bangladesh, following the resignation of its former Prime Minister, Sheikh Hasina, on August 5, 2022. Her departure, prompted by protests over reservations, led her to seek asylum in India. Since then, the provisional government under Mohammad Yunus has been the target of public dissatisfaction. This unrest has manifested in various forms, including protests and assaults on the historical residence of Hasina's father, Sheikh Mujibur Rehman, along with properties of Awami League party affiliates. While Hasina has implicated the interim regime in these attacks, officials from Dhaka have refuted these allegations, appealing to India's acting High Commissioner to halt her from disseminating what they deem as unfounded claims.Jaishankar, speaking at a public gathering, articulated his concerns regarding the bilateral relationship's current state. He pointed out two primary issues straining ties: the persecution of minorities and the prevailing political climate in Bangladesh. Despite these challenges, Jaishankar emphasized India's desire for a harmonious relationship with



Bangladesh, stressing that the ball is in Dhaka's court to determine the nature of their bilateral engagement. "We have had good relations with Bangladesh since 1971. Recently, the interim government leaders have been blaming India for everything. It's quite ridiculous. There are two main issues affecting our bilateral relations. Firstly, the religious attacks on minorities. We have discussed this with their leaders many times. Secondly, their political situation. You may agree or disagree, but we want good relations with Bangladesh. It's up to them to decide what kind of relationship they want with Delhi," Jaishankar stated.In conclusion, the discord between India and Bangladesh, propelled by the interim government's anti-India rhetoric and the broader political discord within Bangladesh, presents a complex challenge to the longstanding friendship between the two nations. India's call for cessation of blame and a reflection on bilateral issues underscores the critical juncture at which these relations stand, with future dynamics heavily dependent on the actions and decisions of Bangladesh's current leadership.

## Anticipatory Bail Granted to Sri Reddy: What You Need to Know!



Actress Sri Reddy has been granted anticipatory bail by the High Court in a case brought against her by Visakhapatnam police. This comes after she petitioned the court for relief in six cases accusing her of posting offensive content on social media directed at Chief Minister Chandrababu Naidu, Deputy Chief Minister Pawan Kalyan, and other notable figures. Under specific conditions, including mandatory weekly appearances before the investigating officer, the court has allowed her anticipatory bail. However, her plea for anticipatory bail in a case filed by Chittoor police was rejected on the grounds of inadmissibility.In a separate incident, the court has postponed the hearing for a week in the Anakapalli case, where Sri Reddy is accused of using derogatory language, as argued by Assistant Public Prosecutor Sai Rohit. Additionally, authorities in Kurnool, Krishna, and Vizianagaram districts have been instructed by the High Court to serve notices to Sri Reddy, demanding her explanations for the accusations made against her.

## Vivek Ramaswamy Launches Gubernatorial Campaign in Ohio: A New Era Begins

Cincinnati will witness the beginning of Vivek Ramaswamy's gubernatorial campaign. The 39-year-old entrepreneur, who boasts Indian heritage, is preparing to enter the political arena as he eyes the governorship of Ohio.This election season, Ohio's gubernatorial race is becoming increasingly competitive with several notable figures throwing their hats in the ring. Among them is Ohio Attorney General Dave Yost, who declared his intention to run for the position back in January. Joining the fray alongside Ramaswamy are Heather Hill, an African American businesswoman hailing from Appalachia, and Dr. Amy Acton, a Democrat and the former head of Ohio's health department.The upcoming electoral battle for Ohio's highest office is shaping up to be a diverse contest, showcasing candidates from varied backgrounds and professional experiences. Ramaswamy's bid adds to the intriguing mix of contenders vying for the governor's seat.

# Trump Effect:Apple Brings $500B To USA



The Donald J Trump administration in the United States of America is coming with its own set of reforms and affirmative changes in the operational procedures of the United States , government. Trump is turning out to be one of the better administrator of the United States in recent years, and the same is reflecting in the investment opportunities in the country.Just days after Trump took charge as the President of the United States, he held a meeting with the CEO of Apple, Tim Cook, and this has now resulted in a massive investment in the United States.Apple's massive pledge spans all 50 states, boosting suppliers, jobs, and infrastructure for Apple Intelligence, plus cutting-edge silicon research. It'll also fuel Apple TV+ projects across 20 states. Already propping up 2.9M U.S. jobs via the iOS app economy and partnerships, Apple's flexing its muscle as a tax giant too $75B paid in 5 years.Tim Cook's stated “We're doubling down on American innovation expanding our Advanced Manufacturing Fund, building tech in Texas, and writing the next epic chapter for U.S. ingenuity with this $500B bet!”.Apple is bound to invest $500 billion in the United States in the race to come under. This will create direct and indirect revenues to as many as 2.9 million people in the United States. This is one of the most significant investment plans brought in by Trump in his second tenure as the President.This comes shortly after Trump had stated that he will be imposing tariffs on the Apple company in the days to follow if they do not take the United States first stand. This has quickly triggered a serious reaction from the global giant, and they have now proposed to invest $500 billion in the United States economy.

# World's Largest Sanitation Force: 15,000 Workers Ensure a Clean Maha Kumbh 2025



Devotees in unprecedented numbers have gathered at the Kumbh Mela in Prayagraj, with the count surpassing 60 crore individuals participating in the sacred ritual of bathing in the Triveni Sangam. This remarkable turnout has not only spotlighted the spiritual significance of the event but also underscored the logistical and environmental challenges it poses. In response, a monumental effort to maintain cleanliness has been initiated, aiming to secure a spot in the Guinness World Records. A team of nearly 15,000 sanitation workers has been mobilized for this massive cleanup operation, marking a significant increase from the 10,000 workers who contributed to the 2019 Kumbh Mela's record-setting achievement. Officials overseeing the event, including Prayagraj Mayor Ganesh Keservani and Maha Kumbh special Executive Officer Akanksha Rana, have collaborated with representatives from the Guinness Book of World Records to ensure the cleaning drive meets the criteria for a world record. They have announced that the outcome of this ambitious endeavor will be known within three days, highlighting the meticulous planning and coordination involved in this massive undertaking.The Maha Kumbh Mela, which commenced on January 13 and is set to conclude on February 26, has become a focal point of spiritual activity, drawing millions to partake in its revered traditions. Authorities are bracing for an even larger influx of devotees as the event approaches its culmination on Maha shivratri, further emphasizing the importance of the ongoing efforts to maintain cleanliness and order amidst the vast crowds. This initiative not only reflects the commitment to preserving the sanctity and cleanliness of the sacred site but also showcases the collective spirit of the participants and organizers in achieving a remarkable feat of environmental stewardship.










# 'కోహ్లీని నేను అస్సలు వదులుకోను'



తాను
చూసిన ఆటగాళ్లలో.. వన్డే ఫార్మాట్ లో విరాట్ కోహ్లీనే బెస్ట్ ప్లేయర్ అని రికీ పాంటింగ్ ప్రశంసలు కురిపించాడు. 50 ఓవర్ల ఫార్మాట్ లో కోహ్లీ నిలకడగా చాలా కాలం నుంచి రాణిస్తున్నాడని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్ పై విరాట్ సెంచరీ బాది ఫామ్ లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వన్డేలో పాంటింగ్ వన్డే పరుగుల రికార్డును కోహ్లీ అధిగమించాడు. అందుకే రికీ పాంటింగ్.. కోహ్లీని ప్రశంసించాడు.కోహ్లీ సెంచరీ కోసం లెక్కలు చేశా: అక్షర్ పటేల్కోహ్లీ సెంచరీ కోసం లెక్కలు చేశా: అక్షర్ పటేల్ "చాలా కాలం నుంచి అతడు ఛాంపియన్ గా కొనసాగుతున్నాడు. ముఖ్యంగా వైట్ బాల్ ఫార్మాట్ లో అతడు అద్భుతమైన ప్లేయర్. వన్డేలో విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాడిని చూడలేదు. ఇప్పటికే అతడు నన్ను దాటేశాడు. అతడి ముందు ఇంకా ఇద్దరే ఉన్నారు. కాబట్టి వన్డేలో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్ గా కోహ్లీ గుర్తిండిపోవడానికి తనకు తానే ఓ గొప్ప అవకాశం ఇచ్చుకోవాలని ఆశిస్తున్నాను." అని పాంటింగ్ పేర్కొన్నాడు.వన్డేల్లో కోహ్లీ ఇటీవలే 14 వేల పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఈ జాబితాలో సచిన్ తెందుల్కర్ 18,426 పరుగులతో ముందున్నాడు. అయితే సచిన్ రికార్డును కోహ్లీ దాటే అవకాశం ఉందని రికీ పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు. "దీని గురించి ఆలోచిస్తే క్రేజీగా ఉంటుంది. విరాట్ చాలా కాలం నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. అయినా కూడా అతడు సచిన్ కన్నా 4 వేల పరుగులు వెనక్కి ఉన్నాడు.దీన్ని బట్టి సచిన్ ఎంత గొప్ప ప్లేయరో, అతడు ఆట ఎంత కాలం సాగాడో తెలియజేస్తు ంది. ఏదేమైనా కోహ్లీ లాంటి ఆటగాడు ఉంటే, అతడిని ఎవరూ వదులు కోరు. నేనైతే అస్సలు వదులుకోను. ఎందుకంటే ఫిజికల్ గా కోహ్లీ ఇంకా ఫిట్ గానే ఉన్నాడు. ఇంకా ఆట కోసం కష్టపడుతూ ఆడుతు న్నాడు. అసాధారణమైన ప్రదర్శన చేస్తున్నాడు." అని చెప్పుకొచ్చాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఔట్ - 'మా ఓటమికి కారణమిదే'



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తాజాగా జరిగిన మ్యాచ్ లో బంగ్లాదేశ్ పై న్యూజిలాండ్ విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ విజయంతో న్యూజిలాండ్ నాకౌట్ కు దూసుకెళ్లగా.. బంగ్లా టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తమ జట్టు ఓటమికి గల కారణాలను మాట్లాడాడు బంగ్లా కెప్టెన్ నజ్ముల్ శాంటో. నెక్ట్ పాకిస్థాన్ తో జరగబోయే మ్యాచ్ తమకు ముఖ్యమని పేర్కొన్నాడు.

**ఆ మ్యాచ్ మాకు ముఖ్యం..**

"మేం అద్భుతంగా మొదలుపెట్టాం. అయితే మిడిల్ ఓవర్లలో చాలా వికెట్లు కోల్పోయాం. బ్యాటింగ్ సరిగ్గా చేయలేదు. బ్యాటింగ్ చేయడానికి ఇది మంచి వికెట్. మాకు రెండు పెద్ద భాగస్వామ్యాలు అవసరమయ్యాయి. ఇక నహీద్ అద్భుతం. అతడి బౌలింగ్ చేసిన విధానంతో సంతృప్తిగా ఉన్నాను. గత రెండేళ్లుగా మా బౌలింగ్ మంచిగా రాణిస్తోంది. నాకు తెలిసి ఇక పాకిస్థాన్ తో జరగబోయే మ్యాచ్ మాకు చాలా ముఖ్యం. భారీ తేడాతో ఆ జట్టును ఓడించాలి. మేం బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాన్ని మరింత మెరుగుపరుచుకోవాలి." అని నజ్ముల్ శాంటో పేర్కొన్నాడు.

**సవాల్ విసురుతుందని తెలుసు..**

మ్యాచ్ విజయంపై న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ మాట్లాడుతూ.. "ఈ పిచ్ కండిషన్స్ పై బంగ్లాదేశ్ సవాల్ విసురుతుందని మాకు తెలుసు. అయితే బ్రేస్ వెల్ క్వాలిటీ బౌలర్. అతడు తన పేస్ ను మార్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో అతడు వికెట్లు తీసిన విధానం ఎంతో కీలకం. నేను అనుకున్న దాని కన్నా వికెట్ బాగా వేగంతో ఉంది. మంచు కురిసింది కానీ నేను అనుకున్నంత లేదు. ఇక రచిన్ రవీంద్ర ఐసీసీ ఈవెంట్ లను బాగా ఇష్టపడతాడు. అతడు ఎప్పటికీ ఆటను విడిచిపెట్టడు. టామ్ తో మంచి భాగస్వామ్యం ఏర్పడింది." అని చెప్పుకొచ్చాడు.ఇక తాజాగా జరిగిన మ్యాచ్ విషయానికొస్తే.. న్యూజిలాండ్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. బ్యాటుతో రచిన్ రవీంద్ర (105 బంతుల్లో 12ఐ4, 1ఐ6 సాయంతో 112).. బంతితో బ్రాస్‌వెల్ (4/26) అద్భుతంగా రాణించారు. దీంతో 237 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ 46.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# బాబాయ్ తర్వాత అబ్బాయితో.. దబిడి దిబిడి!



నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన 'డాకు మహారాజ్' సినిమా గత నెలలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకలు ముందుకు వచ్చింది. డాకు మహారాజ్‌లో మొత్తం ముగ్గురు హీరోయిన్స్ నటించారు. బాలకృష్ణ భార్య పాత్రలో ప్రగ్యా జైస్వాల్ నటించగా, విలన్ భార్య పాత్రలో శ్రద్దా శ్రీనాథ్ నటించారు. ముఖ్యమైన లేడీ పోలీస్ పాత్రలో ఊర్వశి రౌతేలా నటించారు. ముగ్గురిలోకి ఊర్వశి రౌతేలా పాత్ర ఎక్కువగా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. అంతే కాకుండా ఆమెతో బాలకృష్ణకు ఉన్న దబిడి దిబిడి సాంగ్ ఓ రేంజ్‌లో కుమ్మేసింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన డాకు మహారాజ్ సినిమా ఊర్వశి రౌతేలాకు మంచి పాత్రలను తెచ్చి పెడుతుంది.బాలీవుడ్‌లో ఇప్పటికే రెండు మూడు సినిమాలకు కమిట్ అయిందనే వార్తలు వస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో ఊర్వశి రౌతేలా నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. కనుక ఊర్వశి రౌతేలా కీలక పాత్రలో కనిపించడంతో పాటు ఒక ఐటెం సాంగ్‌లోనూ కనిపించే అవకాశాలు ఉన్నాయి. బాబాయ్ బాలకృష్ణ సినిమాలో నటించిన వెంటనే అబ్బాయి ఎన్టీఆర్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకున్న ఊర్వశి రౌతేలా చాలా లక్కీ అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.డాకు మహారాజ్ సినిమాలో ఈమె చేసిన దబిడి దిబిడి సాంగ్ పై కొందరు విమర్శలు చేశారు. ఇదేం కొరియోగ్రఫీ అంటూ కొందరు పెదవి విరిస్తే కొందరు మాత్రం డాన్స్ అదిరింది అంటూ ప్రశంసిస్తున్నారు. జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ దబిడి దిబిడి ట్రెండ్ అవుతోంది. దాంతో యూట్యూబ్‌లో ఈమధ్య కాలంలో అత్యధిక వ్యూస్ వచ్చిన పాటగా నిలిచింది. బాలయ్య బాబాయ్ తో దబిడి దిబిడి అంటూ సంచలనం రేపిన ఊర్వశి రౌతేలా అబ్బాయి ఎన్టీఆర్‌తో ఎలాంటి పాటతో కనిపిస్తుందో చూడాలి. ఎన్టీఆర్, నీల్ కాంబో మూవీలో ఊర్వశి రౌతేలా వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది.ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న మూవీని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మలయాళ స్టార్ నటుడు టోవినో థామస్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవలే షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. వచ్చే నెల నుంచి ఎన్టీఆర్ రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు. 2026 జనవరి 9న ఎన్టీఆర్ - నీల్‌ల డ్రాగన్ మూవీ ప్రేక్షకుల ముందుకు వస్తుందని ఇప్పటికే ప్రకటన వచ్చింది. ఒకవేళ ఆ డేట్ మిస్ అయితే 2026 సమ్మర్‌లో అయినా డ్రాగన్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఆ రేంజ్ కి వెళ్లడానికి చౌదరి బ్యూటీకి ఛాన్సుందా!



సాయి పల్లవి, రష్మికా మందన్నా సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్ద సక్సెస్ అయ్యారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్లకొచ్చిన పేరు, తీసుకుంటోన్న పారితోషికం, చేస్తోన్న సినిమాలు చూస్తే కెరీర్ పరంగా వాళ్ళు ఏస్థాయిలో ఉన్నారన్నది అంచనావేయొచ్చు. టాలీవుడ్ సహా బాలీవుడ్ లోనూ గొప్ప చిత్రాల్లో నటిస్తున్నారు. సౌత్ నుంచి నార్త్ కి వెళ్లి ఈ రేంజ్ లో సక్సెస్ అయింది ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణే తర్వాత రష్మికనే అనడంలో ఎలాంటి సందేహం లేదు.'రామాయణం' రిలీజ్ తర్వాత సాయి పల్లవి కూడా వాళ్ల సరసన చేరుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి రష్మిక, సాయిపల్లవి సరసన మీనాక్షి చౌదరి కూడా చేరుతుందా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. మీనాక్షిలో ప్రతిభని త్రివిక్రమ్ తొలి సినిమా రిలీజ్ కి ముందే కేవలం ప్రోమోస్ చేసే డిసైడ్ చేసేసాడు. తనకి ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని. ఆయన అన్నట్లే మీనాక్షి టాలీవుడ్ లో సక్సెస్ అయింది.అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు అందుకుంటుంది. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంతో ఏకంగా 300 కోట్ల వసూళ్ల చిత్రంలోనూ భాగమైంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్ ఛాన్స్ కాదు గానీ...అంతకు మించిన బలమైన పాత్రలో మెప్పిస్తుందని టీమ్ చెబుతుంది. సినిమాల సంగతి పక్కన బెడితే? మీనాక్షి చౌదరి కూడా సాయి పల్లవి తరహాలో గ్లామర్ క్వీన్ కాదు.ఎంతో డీసెంట్ డ్రెస్సింగ్ సెన్స్ తో అలరిస్తుంది. ఆన్ స్క్రీన్ పైనా గ్లామర్ పాత్రలకు మరీ అంత ఛాన్స్ ఇవ్వలేదు. స్కిన్ షో వరకూ పరిమితం. అంతకు మించి బోర్డర్ దాటుతున్నట్లు కనిపించలేదు. నటిగా సక్సెస్ అవ్వాలంటే తెరపై అందంగా మాత్రమే కనిపించాల్సిన పనిలేదని...ఎంచుకునే పాత్రలు...నటన మాత్రమే గొప్ప స్థానంలో నిలబెడతాయి? అన్న వ్యాఖ్యలతోనూ మీనాక్షి లో కమిట్ మెంట్ ప్రశంసించ దగ్గది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకునే కొనసాగుతున్నాని తెలిపింది. మరి ఇవన్నీ మీనాక్షిని స్టార్ భామల సరసన కూర్చబెడతాయా? లేదా? అన్నది చూడాలి.

# డూప్లికేట్ పేరుతో శ్రుతిహాసన్ అవకాశాల వేట



అవకాశాల కోసం ప్రయత్నించే క్రమంలో, కెరీర్ ఆరంభం అమ్మా నాన్న పేరు ఉపయోగించకుండా.. నేను నా డూప్లికేట్ పేరును ఉపయోగించానని చెప్పారు శ్రుతిహాసన్. కమల్ హాసన్, సారిక ఇండస్ట్రీలో పెద్ద స్టార్లు. వారి కీర్తి ప్రతిష్ఠలను ఉపయోగించుకుని అవకాశాలు పొందాలని తాను అనుకోలేదని శ్రుతిహాసన్ అన్నారు. నాది తిరుగుబాటు స్వభావం. ప్రజలు నన్ను ఒక వ్యక్తిగా పరిగణించి, నా తల్లిదండ్రుల పేరుతో నన్ను అనుసంధానించకుండా ఉండటానికి నేను డూప్లికేట్ పేరును కూడా ఉపయోగించాను అని శ్రుతి తెలిపారు.ఇటీవల బెంగళూరులో జరిగిన మహిళా క్రికెట్ టోర్నీ- మిడ్ షో ఈవెంట్‌లో ప్రదర్శన ఇవ్వడానికి వచ్చిన నటి కం గాయని శ్రుతిహాసన్ తన జీవితంలోని బయటికి తెలియని రహస్యాలను బహిరంగంగా చెప్పారు. నా చిన్నప్పుడు నా తల్లిదండ్రులు ఫేమస్.. కానీ నేను కాదు! అని నిజాయితీగా అంగీకరించింది శ్రుతి.కీర్తి అనేది ఎప్పటికీ నిలబడేది కాదు. ఇది చాలా అశాశ్వతమైనది. రాయిలా బరువైనది. అది మీ భుజాలను బాధించే అందమైన హ్యాండ్‌బ్యాగ్ లాంటిది. కాబట్టి మీరు కీర్తిని తేలికగా మోయాలి.. ఎందుకంటే అది నిర్దిష్టమైనది కాదు. ఎవరైనా తమ భవిష్యత్తును, కీర్తిపై ఆశలతో కలలను నిర్మించుకోగలరని అనుకుంటే అది ఆకాశంలో కోటలు కట్టడమే. నా తల్లిదండ్రులు కష్టపడి పనిచేయడం నేను చూశాను. నాన్న కష్టపడి పనిచేయడం, స్క్రిప్ట్ రాయడం, షూటింగ్‌కు వెళ్లడం, పాత్రల కోసం శిక్షణ పొందడం వంటివి చేయడం నేను చూశాను.. అని శ్రుతిహాసన్ అన్నారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. శ్రుతి ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తోంది. రజనీకాంత్- లోకేష్ కాంబినేషన్ మూవీ కూలీలో కనిపిస్తుంది. ఆ తర్వాత సలార్ 2 తో అలరించనుంది. విజయ్ సేతుపతితో ట్రైన్ అనే చిత్రం చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM